

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 2 | జనవరి | 2026 | పేజీలు : 16


## మేడారానికి తరలివస్తున్న

# భక్తులు



### వాహనదారుల ఇబ్బందులు

### వనదేవతల గద్దెలు భక్తులతో కిటకిట

తాడ్వాయి జనవరి 01మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఇప్పటికే పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.అయితే భక్తులకు తగ్గట్టుగా ప్రభుత్వం ఒకే వరుస క్రమంలో గద్దెలు ఉండాలని ఆలోచనతో




# హస్తం గురి

### మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు

### సమన్వయంతో ముదుకెళ్లాలని దిశా నిర్దేశం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 1, మేజర్ న్యూస్ , మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. పురపాలక ఎన్నికల నిర్వహణ కు ప్రభుత్వం సిద్ధమవుతుంది. మూడు రోజుల క్రితం పట్టణ ఓటరు జాబితా సవరణ కు ప్రకటన జారీ చేసిన ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మిగతా 2లో..

## 100 పడకల ఆస్పత్రి టెండర్ ఏమైంది

6 నెలలు దాటినా పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదు

రూ 18 కోట్ల 35 లక్షల రూపాయల విలువైన పనులు ఎందుకు పెండింగ్ పెట్టినట్లు

పాత జీఓ, ప్రొసీడింగ్ లను రద్దు చేయకుండా, కొత్త జీఓ, ప్రొసీడింగ్ ఇవ్వకుండా వేరే చోట శంకుస్థాపన చేయొచ్చా

5 ఎకరాల భూమి ఉండాలని ప్రభుత్వం ప్రచారం వెనక అసలు మతలబేంటీ

హుస్నాబాద్ లో దాదాపు 2 ఎకరాల స్థలంలోనే 250 పడకల ఆస్పత్రి నిర్మాణం ఎలా సాధ్యమవుతోంది

2 లో



## హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.రవి

8 లో

### కలెక్టర్ ను మర్యాదపూర్వకం గా కలిసిన అదనపు కలెక్టర్






2 లో

సత్ప్రవర్తనతో జీవితం కొనసాగిస్తే రౌడీ షీట్ తొలగిస్తాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

### మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన ట్రెడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి



8 లో

# హస్తం గురి

మొదటి పేజీ తరువాయి..

పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ పై హస్తం దృష్టి సారించింది. అయితే పంచాయతీ ఎన్నికల్లో మరింత కష్ట పడి ఉంటే ఉమ్మడి జిల్లాలో ఎక్కువ సర్పంచ్ స్థానాలు వచ్చేవి సమన్వయంతో ముందుకెళ్లకపోవడం తోనే ఈ పరిస్థితి పార్టీ గుర్తు పై జరిగే మున్సిపల్ , పరిషత్ ఎన్నికల్లో మాత్రం ఇది పునరావృత్తం కాకూడదని మంచి ఫలితాలు సాధించాలి ... అందరిని కలుపుకొని వెళ్లాలని అధిష్టానం ఉమ్మడి జిల్లా నేతలకు దిశా నిర్దేశం చేసి రాన్నున్న ఎన్నికలకు సిద్దంగా ఉండాలని సంకేతాలు ఇచ్చారు.హస్తం పార్టీ సాధించిన ఫలితాల పై అధిష్టానంఅసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలను త్వరలోనే నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుండడం త్వరలో జరిగే బోయే మున్సిపల్ ఎన్నికల పై నేతలు దృష్టి సారించాలని అధిష్టనం నుంచి ఆదేశాలు అందినట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. పార్టీ గుర్తు తో నిర్వహించే ఎన్నికలు కాబట్టి క్లీన్ స్వీప్ చేయాలని నిర్లక్ష్యం చేయవద్దని, మంచి ఫలితాలు సాధించాలని నేతలకు అధిష్టానం దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. ఇటీవల ఉమ్మడి జిల్లా నేతలు సీఎం తో పాటు ముఖ్య నేతలను కలిసినప్పుడు ప్రతి జిల్లా , నియోజకవర్గానికి సంబంధించి జిల్లా నేతలు ఇచ్చే నివేదికలను పరిశీలిస్తునే సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద ఉన్న ఫలితాలను సరిపోల్చుకున్నట్లు నేతలు చెబుతున్నారు. తద్వారా క్షేత్ర స్థాయి లో ఎలాంటి ఫలితాలు సాధించారనేది సీఎం దగ్గర పూర్తి స్థాయి నివేదిక ఉందని చెబుతున్నారు. దాని ఆధారంగానే ఉమ్మడి జిల్లాలో కొన్ని నియోజకవర్గాలలో ని ఫలితాల పై అసంతృప్తి వ్యక్తం చేస్తునే మరింత కష్ట పడి ఉన్నత ఫలితాలు సాధించాలని దిశా నిర్దేశం చేసినట్లు నేతలు తెలుపుతున్నారు. దీంతో నేతలు మున్సిపల్ దృష్టి సారిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మినహా వరంగల్ ఉమ్మడి జిల్లాలో జనగామ, మహబూబాబాద్ , భూపాలపల్లి, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, తొర్రూర్, మరిపేడ, డోర్నకల్ తో పాటు ములుగు, స్టేషన్ ఘన్ పూర్, కేసముద్రం, మున్సిపాలిటీలకు ఈ సారి ఎన్నికులు నిర్వహించాల్సి ఉంది. అంతే కాకుండా కేంద్రం నుంచి మున్సిపాలిటీ లకు వివిధ పథకాల కింద్ర గ్రాంట్లు , కేంద్ర ఆర్థిక సంఘం నిధులను రాబట్టుకునేందుకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ మొలయ్యే నాటికి మున్సిపాలిటీ ల ఓటర్ల పై పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అవుతుంది.

## నత్తనడకన సాగుతున్న

## మేడారం జాతర పనులు

### -నాసిరకంగా కడుతున్న వైనం

### -కమిషన్లు దండుకోవడానికి చూస్తున్న మంత్రులు

### -ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ ఎస్

### నియోజకవర్గ ఇంచార్జ్ నాగజ్యోతి

మంగపేట, జనవరి 01, సూర్య (మేజర్ న్యూస్): మేడారం జాతర పనులు నత్తనడకన సాగుతున్నాయని ములుగు నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతో గురువారం ఒక ప్రకటనలో అన్నారు. జాతర లో భారీ మొత్తం జరిగే ప నుల టెండర్లలో కమిషన్లు, కోసమే చూస్తున్నారు తప్ప భక్తుల సౌకర్యాల గురించి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ప్రజల మనుష లుగా ఉండాలి కానీ,



కాంట్రాక్టర్ల మనుషలుగా మారారని ఎద్దేవా చేశారు. మరుగుదొడ్లు, నీటి కొరత ఎక్కువగా వుండటం వల్ల మహిళా భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. జాతర మెయిన్ డేట్స్ కంటే ముందే వేలాది మంది భక్తులు మేడారం చేరుకుంటున్నారని, ఇంకా జాతర పనులు జరుగుతూనే ఉండటంతో, ఇసుక-దుమ్ము మధ్య భక్తులు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతరకి వచ్చే భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలిగిన సహించబోమని, దేవాదాయ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వము మరియు మంత్రి సీతక్క పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క కమిషన్ల కోసం చూడకుండా భక్తుల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయించాలని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.

# మేడారానికి తరలివస్తున్న భక్తులు



మొదటి పేజీ తరువాయి..

ఈసారి వరుస క్రమంలో గద్దెలను ఏర్పాటు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అయినప్పటికీ భక్తుల రాక రోజురోజుకు పెరుగుతుంది. గురువారం నూతన సంవత్సరం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఆదివాసీల ఇలవేల్పు సమ్మక్క సారలమ్మ జాతర ముందు ఉన్నప్పటికీ భక్తుల రాక ముమ్మరంగా కొనసాగుతుంది. భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేడారం మహా జాతర జనవరి చివరి వారంలో జరగనున్నప్పటికీ ఇప్పటినుంచే భక్తుల పరంపర కొనసాగుతుంది. ప్రస్తుతం జాతర అమ్మవార్ల గద్దెల ఆవరణలో పునఃం నిర్మాణ పనులతోపాటు పరిసరాలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటి నుంచే భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తున్నారు.అయితే గద్దెల ఆవరణలో జరుగుతున్న మాస్టర్ ప్లాన్ పనులకు అంతరాయం ఏర్పడుతుంది. దీనితో పాటు వాహనాల రాకపోకలతో దుమ్ము దూళితో ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది.అయినప్పటికీ భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవార్ల దర్శించుకుని ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించు కుంటున్నారు.దేవతల గద్దెల ముందు ఐలాండ్ సమీపంలో రోడ్డు నిర్మాణంలో భాగంగా సిసి రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. భక్తులకు రాళ్లు కుచ్చుకున్నప్పటికీ అత్యంత విశ్వాసంతో అమ్మవార్లకు



మొక్కులు చెల్లించేందుకు ముందు వరుసలో వెళ్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఎస్పీ సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలని ఎలాంటి ఇబ్బంది లేకుండా ములుగు డిఎస్పి రవీందర్,పసర సిఐ దయాకర్, మేడారం ఎస్ఐ అచ్చా కమలాకర్, ఎస్ఐ జగదీష్ ఆధ్వర్యంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తు పార్కింగ్ స్థలాలకు మళ్ళిస్తున్నారు.

# సత్ప్రవర్తనతో జీవితం కొనసాగిస్తే రౌడీ షీట్ తొలిగిస్తాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రత్ సింగ్

హనుమకొండ టౌన్, జనవరి 1 ,మేజర్ న్యూస్ సూర్య: ఎలాంటి చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవితం కోనసాగిస్తే రౌడీ షీట్ నుండి పేర్లను తొలగిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరం వేళ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమములో ''పరివర్తన'' కార్యక్రమము ద్వారా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానుతులపై ఉన్న షీట్లను తోలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వు పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానుతులకు అందజేశా రు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లతో పాటు, కేడీలు, అను మానితుల సుధీర్ఘ కాలంగా జాబితాలో ఉన్న పేర్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా వృద్ధా ప్యంతో పాటు, సత్ప్రవర్తనతో జీవితాలను గడుతున్నట్లుగా ఉన్నతా ధికారుల సమీక్ష అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గుర్తించ బడిన 19 మందిలో 5గురు రౌడీ షీటర్లు, 12మంది అనుమానితులు ,కెడీ ఒకరు,డిసి ఒకరిని సంబంధిత పోలీస్ షీట్ల పేర్లను తోలగిస్తూ వరం గల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు అం దజేసి ప్రస్తుతం ఎలాంటి జీవితాన్ని గడుపుతున్నారని పోలీస్ కమిషనర్ రౌడీ షీటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్ప డటంతో కారణంగానే మీపై పోలీస్ స్టేషన్లలో షీట్లను తెరవడం జరిగిందని, ప్రస్తుతం మీ ప్రవర్తన బాగుందని విచారించిన అనంతరం మీపై షీట్లను తోలగించడం జరిగిందని తెలిపారు. ఇదే రీతిలో భవిష్యత్తులో ఎలాంటి సంఘవ్యతిరేక,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా మీ వృత్తులను కోనసాగిస్తూ జీవితాన్ని గడుపుతారని మీపై నమ్మకం వుందని , అలాగే భవిష్యత్తులో ఇదే రీతిలో షీట్లను తోలగించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో వెస్ట్జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపి రవి, ఏసిపి దేవేంద్రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్,మల్లయ్య పాల్గొన్నారు.



# జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అధికారులు ఉద్యోగుల సమక్షంలో నూతన సంవత్సర సంబరాలు



హనుమకొండ, జనవరి 1 ,మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సరంలో హనుమకొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, టీజీవో, టీఎన్జీవోస్, రెవెన్యూ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థులకు తోడ్పాటు అందించే విధంగా జిల్లా కలెక్టర్ ను అధికారులు, ఉద్యోగులు కలిసి నోట్ బుక్స్, బ్లాంకెట్స్, పెన్నులను అంద జేశారు. వివిధ ఉద్యోగ సంఘాలకు సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను





కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగుల సమక్షంలో కేకులను కట్ చేసి కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టరేట్లో హనుమకొండకు చెందిన మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కేకును కట్ చేసే వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు అధిక సంఖ్యలో హాజరు కాగా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు నిరంతర కృషి చేయాలన్నారు. వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: 2026 సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా అధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ లు ఉమారాణి, సుమా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తహశీల్దార్లు, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, ట్రెసా సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కేక్ కట్ చేసి 2026 ఆంగ్ల నూతన



సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అధికారులు సిబ్బంది కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు, టవల్స్ బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బుక్స్ పెన్నులు వాటర్ బాటిల్స్,పూల బొకేలు అందజేస్తూ కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం టీజీఓ, టీఎన్జీవో, ట్రస్సా యూనియన్ల క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు



కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ ఇంచార్జ్ డిఆర్డిఓ రాం రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి లు, టీఎన్జీవో ప్రెసిడెంట్ బోనాల కిషన్, ఆర్డిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఫణి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.






## రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలి

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల లో విస్తృత అవగాహన కల్పించండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్ ని గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్క రించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 31 వరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయిం చాలని తెలిపారు. అధికారులు పాఠశాల సందర్శనలో ప్రత్యేక కార్యక్ర మాలను పరిశీలించాలని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలను డిజిటల్ డాక్యుమెంట్ ను రూపొందించి వాట్సాప్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. రోడ్ ప్రమాదాలను నివారిం చేందుకు నిబంధనల విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించా లన్నారు.కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు భద్రత నిబంధనలను తెలియజేయాలన్నారు. కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## దామెర కుంట గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం



కాటారం, జనవరి 01, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని దామెర కుంట గ్రామపంచాయతీ సర్పంచ్ కోడిపెల్లి పద్మా రాము, ఉప సర్పంచ్ ముద్దం బాపు యాదవ్, వార్డు సభ్యులను దుర్గం గట్టు మల్లయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డాక్టర్ శ్యామ్, సందీప్, ప్రవీణ్, బాసాని రాజస్వామి, కోడి రమేష్, ఇసుక రాజు, దుర్గం రాజయ్య, దుర్గం మల్లేష్, కీర్తన, స్రవంతి, దివ్యభారతి , బంధం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేద్దాం



### ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలి

### పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలి

### జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 1 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహ కరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా రవాణా శాఖ ఆద్వర్యంలో ప్రచురించబడిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్లు, కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసు కురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిం చారు. నిర్లక్ష్యముగా, అతివేగము, డ్రంకన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడు తూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఏఎంవిఐ వినోద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లకు శుభాకాంక్షలు తెలిపిన బల్దియా కమిషనర్



హనుమకొండ, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: నూతన ఆంగ్ల సంవత్సరం 2026 ను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లను ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.





### కొత్త ట్రెండుకు జిల్లా గెజిటెడ్ అధికారుల శ్రీకారం

### బొకేలకు బదులు విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందజేత

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 1 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా గెజిటెడ్ అధికారులు అసోసియేషన్ సభ్యుల బృందం కొత్త ట్రెండుకు శ్రీకారం చుట్టారు ప్రతి సంవత్సరం జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ బొకేలు అందజేయడం శాలువాలు కప్పడం అన వైదిగ వస్తుంది అయితే ఈసారి గెజిటెడ్ అధికారుల బృందం నూతన వరవడి శ్రీకారం చుట్టారు. హాస్టల్ పిల్లలకు ఉపయోగపడే దుప్పట్లు, స్టేషనరీతో ములుగు జిల్లా కలెక్టర్ కు గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బృందం గురువారం కలెక్టరేట్లో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, దుప్పట్లు, తదితరం మాత్రమే తీసుకురావాలని సూచించడంతో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి హాస్టల్ పిల్లలకు దుప్పట్లు, వాటర్ బాటిల్స్, స్టేషనరీ పెద్ద ఎత్తున కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు మాట్లాడుతూ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పక్షాన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మహేందర్ జి అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు ప్రకాశ్ రెడ్డి, కే కొమురయ్య, బి శ్రీనివాస్, కె శిరీష, ఎం రాజు, ఏ రాజ్ కుమార్, విజయ భాస్కర్, యశ్వంత్, డిపిఆర్ఓ రఫీక్, దుర్గారావు, సారంగపాణి రాజేశ్వరరావు, రహీం, రాజు, తదితరలు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



హనుమకొండ, జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య: 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.హనుమకొండ జిల్లా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలను అభినందించారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతి నిధులు,అధికారుల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



# రహదారి భద్రత పై అవగా హన కలిగి ఉండాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్

### రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను

### ఆవిష్కరించిన కలెక్టర్, ఎస్పీ





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య):రహదారి భద్రత పై అవగా హన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు.గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరే ట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, నుండి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు – 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 1 నుండి 3 వరకు జరుగుతుందని అన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం,స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 4 నుండి10 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం ఎన్ఎస్ఎస్/ఎన్సి సి వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ,ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు,ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18 నుండి 24వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25 నుండి 30వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 31 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేస్తామన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మహదేవపూర్ జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి చందు అండర్ 14 విభాగంలో వాలీబాల్ క్రీడలో నేషనల్ కు ఎంపికైనారు. తెలంగాణా రాష్ట్రం నుండి ఈనెల 5 నుండి 9 వరకు జరుగు ఉత్తరాంచల్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుప తిలో జరిగిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొని ఐబ్రో కోడింగ్ చేసి పలువురి మన్ననలు పొందిన మాడిగా స్నిగ్ధ, తన్మయిలను గైడ్ టీచర్ గా వ్యవహరించిన మధు, జీవ వైవిధ్యం పరిరక్షణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

మహాముత్తారం జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం గ్రామానికి చెందిన గంధం రాజబాబును మహాముత్తారం గ్రామానికి చెందిన గడ్డం వెంకటరాజం కులం పేరుతో దూషించి కొట్టడంతో గంధం రాజాబాబు అక్కా ఆగు మంతెన భాగ్య ఇచ్చిన పిర్యాదు మేరకు గడ్డం వెంకటరాజం పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపినారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/ జనవరి 1(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని వాంకుడోత్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కునుసోత్ రమేష్ ఆనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహానికి గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పూల మాల వేసి నివాలులర్పించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్,పెండ్లి మహేందర్ రెడ్డి,ఇల్లందుల యాకయ్య,మహేందర్,పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 1 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం తెలిపారు.ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ను కలిసిపేద విద్యార్థులకు అవసరమగు వస్తువులను కలెక్టర్ కి అందించి శుభాకాం క్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు ,ప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షల వెలువ



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 1 (మేజర్ న్యూస్): జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు గురువారం కలెక్టర్ ఛాంబర్ లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ డి ఓ వెంకటేశ్, డిఆర్ డిఓ శ్రీనివాస్ రావు, డిపిఆర్ఓ రఫిక్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూల మొక్కలను, హాస్టల్ విద్యార్థుల ఉపయోగార్థం బుక్స్, దుప్పట్లు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరను అధికారులు విజయవంతం చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 100 పడకల ఆస్పత్రి టెండర్ ఏమైంది..



వర్ధన్నపేట జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వాసుపత్రి వ్యవహారం కొత్త అంశాలు తెరపైకి వస్తున్నాయి. 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, పరికారల సరఫరాకు సంబంధించి 2025 జూన్ 11న తెలంగాణ ప్రభుత్వం టెండర్ నోటీసు జారీ చేసింది. పనుల అంచనా వ్యయాన్ని రూ.18 కోట్ల 35 లక్షల రూపాయలుగా టెండర్ లో పేర్కొన్నారు. జూన్ 26 నుంచి జూలై 17 వరకు ప్రతిపాదనలు పంపించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. టెండర్ మంజూరైన రోజు నుంచి 18 నెలల్లో పనులు పూర్తి చేయాలని స్పష్టంగా టెండర్ లో పేర్కొన్నారు. ఐతే, ఆరు నెలలు దాటినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. జూలై 14న టెండర్ ఓపెన్ చేసి కాంట్రాక్టు ఎవరికి దక్కిందీ... పనులు చేసే వ్యక్తులు లేదా సంస్థలెవ్వరో ప్రకటించి పనులు మొదలు పెట్టాల్సి ఉండగా ఇప్పటికీ తట్టెడు ఇసుక పోయలేదు. కాంట్రాక్టు ఎవరికైనా ఇచ్చారా లేదా...? ఇవ్వకపోతే ఎందుకు ఇవ్వలేదు.. ఇస్తే ఇంతవరకు ఎందుకు పనులు ప్రారంభం కాలేదు... పైగా, వర్ధన్నపేటలోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ 2023న అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జీఓ ఆర్టీ నెంబర్ 445తో పాటు 26 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఇచ్చిన ప్రొసీడింగ్ లు ఇంకా అమల్లో ఉండగానే వాటిని బేఖాతరు చేస్తూ మరో చోట 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం వివాదం రేపుతోంది. పాత జీఓ, ప్రొసీడింగ్ లను రద్దు చేయకుండా, 100 పడకల ఆస్పత్రిని వర్ధన్నపేట నుంచి వేరే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు కొత్త జీఓ, ప్రొసీడింగ్ ఇవ్వకుండానే శంకుస్థాపన ఎలా చేస్తారు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి 5 ఎకరాల భూమి కావాలనే ప్రచారం చర్చనీయాంశమైంది. హుస్నాబాద్ లో 250 పడకల ఆస్పత్రిని దాదాపు 2 ఎకరాల స్థలంలో 6 అంతస్థుల్లో నిర్మిస్తున్నట్లు సమాచారం. 250 పడకల ఆస్పత్రిని 2 ఎకరాల్లోనే నిర్మిస్తున్నప్పుడు 100 పడకల ఆస్పత్రికి 5 ఎకరాలు కావాలని అడగడం వెనక మతలబేంటీ.. ? నిజంగా 5 ఎకరాలు ఉండాలంటే గత ప్రభుత్వం జీఓ, ప్రొసీడింగ్ ఎలా ఇస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పైగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా జూన్ 11, 2025న ఇచ్చిన టెండర్ నోటీసులో కూడా ఎక్కడా 5 ఎకరాల ప్రస్తావన లేదు. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి జూన్ 11, 2025న ప్రభుత్వం ఇచ్చిన టెండర్ ప్రకారం వర్ధన్నపేటలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని వర్ధన్నపేట ప్రజలు కోరుతున్నారు .

## మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్స్





పరకాల ,జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ను హనుమకొండలోని వారి నివాసంలో గురువారం పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ లు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## నేడు హరిహర క్షేత్రంలో

# 14వ వార్షికోత్సవం

### 18 కలశాలతో మహా పడిపూజ

పరకాల, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 18 కలశాలతో మహా పడిపూజ జరగనుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి పరకాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహా పడిపూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని కమిటీ కోరింది. పడిపూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



పరకాల, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని గురువారం హనుమకొండ లోని వారి నివాసంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ఆధ్వర్యం లో పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదనందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, నాయకులు దామ అనిల్, ఎండి ఆలీ లు పుష్పగుచ్చం అందజేసి ఎమ్మెల్యే రేవూరి కి శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో మహాదేవపూర్ విద్యార్థులు



మహదేవపూర్ జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ జిఎంసి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నేటినుండి జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో మహాదేవ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి క్రాస్ కంట్రీలో సిల్వర్, బ్రాంచ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు పి. గణేష్, మాడిగ అక్షితలు, ఇటీవల జరిగిన భూపాలపల్లి అథ్లెటిక్ అసోసియేషన్ వారు కాటారం మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహించగా అందులో అండర్ 16 విభాగంలో 2 కే యం లో పాల్గొని మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి రాష్ట్ర క్రాస్ కంట్రీ మీట్ కు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్న పాఠశాల పిడి పూర్ణిమను వారు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## మన్నా చర్చ్ లో న్యూ ఇయర్ వేడుకలు



గీసుగొండ జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలిగి, ఆరోగ్యం సిద్ధించాలని పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాశ్ రెడ్డి ఆకాంక్షించారు.గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ డివిజన్ లోని మన్నా చర్చ్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.చర్చ్ పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరం శాంతి, సమృద్ధి, సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. సర్వమత సౌహార్దం,ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

కన్నాయిగూడెం, జనవరి 01(మేజర్ న్యూస్ సూర్య): కన్నా యిగూడెం మండలం గూర్రేవుల గ్రామంలో హరిహ రపుత్ర అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కార్యక్రమం ఎంతో రంగ రంగ వైభవంగా వాడవాడలు అయ్యప్ప స్వామి ని ఊరేగిస్తూ నగ ర సంకీర్తన కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహిం చారు. అనంతరం మహి ళా సంఘాల ఆధ్వర్యం లో అయ్యప్ప స్వాము లకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మేము గ్రామాభివృద్ధికి

# కూలీలుగా పని చేస్తాం




### మా తండ్రి ఆశయాన్ని నిలబెట్టాం

### సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ,కాంట్రాక్టర్ సుదర్శన్

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),జనవరి 01,మేజర్ న్యూస్(సూర్య): చిన్న పెండ్యాల గ్రామాభివృద్ధికి తాము కూలీలుగా పని చేస్తామని సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ,ప్రముఖ కాంట్రాక్టర్ ఇల్లందుల సుదర్శన్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో పాస్టర్ సీమోన్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ నూతన సర్పంచ్ తిరుపతమ్మ,ఉప సర్పంచ్ తాళ్లపల్లి సంతోష్ కుమార్,వార్డు సభ్యులు పి.సరోజన,నిరోషా,పి.శ్రీలత,శాగ. శ్రీనివాస్,గడ్డమీది. అశోక్,చుక్క యాదలక్ష్మి,ఇల్లందుల అరుణ్,మోటం రాములు,ఇల్లందుల మమత, శాగ వెంకటేశ్వర్లు,వేమునూరి శ్రీనివాస్ లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు నూతన పాలక వర్గాన్ని ప్రముఖ కట్రాక్టర్ ఇల్లందుల సుదర్శన్ ను అదేవిధంగా రాజవరం గ్రామ నూతన సర్పంచ్ మోటం రాజును శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతమ్మ, కాంట్రాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు 12 వార్డులలో తమ అభ్యర్థులను గెలిపించిసర్పంచ్ గా తిరుపతమ్మకు అవకాశం కల్పించడం గొప్ప విషయమన్నారు. గ్రామంలోని యువతి యువకులకు,తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని తెలిపారు.తాముపట్టుదలతో గ్రామ ప్రజల ముందు నిలబడ్డామని అన్నారు. తాము దయనీయ స్థితి నుంచి రావడం జరిగిందని తమ తండ్రి ఆశయాన్ని నిలబెట్టాలనే సంకల్పంతో సుదర్శన్ క్లాస్ వన్ కొంట్రాక్టర్ గా,రెండో ఆశయం



సర్పంచుగా తిరుపతమ్మను గెలిపించుకోవడం జరిగిందన్నారు. తాము ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని ఓట్లకు ముందు వేరే కావొచ్చి కానీ ఓట్ల తరువాత అందరం కలిసి ఉండాలన్నారు.గ్రామానికి ఇచ్చిన మాట తప్పమని,తనను తాను తగ్గించుకున్నవాడు, హెచ్చించబడును, కుడి చెయ్యితో సహాయం చేస్తే ఎడమ చెయ్యికి తెలియకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేయడం జరిగిందన్నారు. దేవునికి మహిమ కలిగి ఉండాలనిఅందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.అందరిని సమాన దృష్టితో చూశమని,తలవంచుకుని,పనిచేస్తామని,గ్రామ ప్రజలు తల ఎత్తే విధంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాస్టర్ తిమోతి, నతానియల్,సంఘ పెద్దలు చుక్క రాంబాబు, గడ్డమీది ఏసుదాసు,మచ్చ వెంకటయ్య, చుక్క రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం

మహాదేవపూర్ జనవరి 1.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం కుదురుపల్లి అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్య పథకం మంజూరు చేసిన ఐటి మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి గ్రామ ప్రజలు పాలాభిషేకం చేశారు.మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి, జిల్లా భూపాలపల్లి జిల్లాలోని పలు దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామం లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్య పథకం గ్రామానికి మంజూరు చేయాలని మంత్రి ద్రుష్టి కి తీసుకుపోవడంతో ధూప దీప నైవేద్య పథకంలో భాగంగా కుదురుపల్లి అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి పథకం మంజూరు చేసినందుకు ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేరున ఆలయంలో అర్చన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ కు రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీ శైలజ రామయ్యార్ తో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిళ్ళ శ్రీను బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహాదేవపూర్ మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి. కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి. ఉప సర్పంచ్ ఆమురాజి యశోద రవి,మాజీ సర్పంచ్ లు కోట లక్ష్మి సమ్మయ్య,తలారి సరిత గట్టయ్య,మాజీ ఉప



సర్పంచ్ దొడ్ల అశోక్,చల్ల సాంబశివ,కుమ్మరి దేవేందర్,ఆమురాజి నాగరాజు, చల్ల బాపు,సోయం సమ్మయ్య,రాకెష్,మణికంత,ప్రశాంత్, కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ అర్చకులు నిశాంత్ పాల్గోన్నారు.




## హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రవి

### కలెక్టర్ ను మర్యాదపూర్వకం గా కలిసిన అదనపు కలెక్టర్

హనుమకొండ, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా నియామకమైన నెమరుగొమ్ముల రవి గురువారం పదవి బాద్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ అదనపు కలెక్టర్ గా నియామకమైన రవి ఇంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్డీవోగా విధులు నిర్వహించారు.

## కోటగుళ్లలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దంపతుల పూజలు

### ఆలయానికి నూనె వితరణ



గణపురం రూరల్, జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ సునీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి నూనె క్యాన్లను రమేష్ గౌడ్ సునీత దంపతులు అందజేశారు. ఆలయానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి



మల్హార్, జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య : నూతన ఆంగ్ల సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను గురువారం రోజున బి. ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి

### అధికారులు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 01 మేజర్ న్యూస్: అభివృద్ధిలో జిల్లా ఆదర్శంగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,



తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు.నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా బొకేలు, పుష్పగుచ్ఛాలకన్నా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లు అందించాలన్న తన పిలుపుకు స్పందించిన వారందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ ఆలోచన



సామాజిక బాధ్యతను ప్రతిబింబించడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతుందని తెలిపారు. సంకల్పం, సేవాభావం, సమన్వయం ఇవే మన జిల్లా పురోగతికి మూలస్తంభాలని పేర్కొంటూ, నూతన సంవత్సరం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు.







# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### రోడ్డు భద్రత మహోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 01 మేజర్ న్యూస్:రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రత మహోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రికలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడివైసి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయని పేర్కొన్నారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, రహదారి సంకేతాలు భద్రతా నియమాలను అనుసరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి మాసం మొత్తాన్ని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సంధాని మహ్మద్, ఎక్సైజ్ అధికారి ఎస్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ ప్రసాద్, ఉద్యాన అధికారి సునీల్, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు గౌడ్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఎస్పీలను కలసిన బాదం ప్రవీణ్





వెంకటాపూర్(రామప్ప) జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ మరియు ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్ లను



గురువారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్య క్షులు బాదంప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయన కలెక్టర్ మరియు ఎస్పీ కి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేసారు. ఆనంతరం ప్రవీణ్ కలెక్టర్, ఎస్పీ కి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిదంగా ప్రవీణ్ ఎస్పీ గారి పుట్టినరోజు సందర్బంగా ఆయన కు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదరి రెడ్డి కోశాధికారి ఎలగందుల మోహన్, గౌరవా ధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, మరియు కార్యవర్గం పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి వారి పాదాల గుడికి రండి

### కేంద్ర మంత్రి బండికి ఆలయ

### మాజీ డైరెక్టర్ సొనబోయిన సతీష్ ఆహ్వానం

ఐనవోలు జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సింగారం కోట గండి గ్రామ పరిధిలో ఉన్న అతి పురాతనమైన శ్రీ మల్లికార్జున స్వామి వారి పాదాల గుడిని సందర్శించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆలయ మాజీ డైరెక్టర్ సొనబోయిన సతీష్ వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాకతీయులు పాలించిన పుట్ట కోటపై స్వామి వారి పాదాలు వెలసి ఉండటం సింగారం గ్రామ ప్రజల అదృష్టమన్నారు.ఆలయ అభివృద్ధి దిశగా దాతల సహకారంతో నీటి బోరు వేశామని,టైల్స్,రంగులు,స్వామివారి చిత్రపటాలు తదితర పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తులకు మౌలిక సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని,గతంలో కోట సమీపం నుంచి ఐలోని మల్లన్న ఆలయం వరకు సొరంగ మార్గం ఉండేదని పూర్వికులు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. స్వామి వారి పాదాల వద్ద భక్తితో మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసమని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలసి సింగారం గ్రామంలోని శ్రీమల్లికార్జున స్వామి వారి పాదాల గుడికి ఆహ్వానిస్తూ, ఆలయానికి సంబంధించిన చిత్రపటాలు, ప్రెస్ కటింగ్స్



చూపించి, ద్వీప..దూప..నైవేద్యాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి అవసరాలపై వివరించినట్లు తెలిపారు.దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి ఆలయ అభివృద్ధి పనులకు సహకరిస్తామని,తగు శాఖలకు విషయాన్ని తెలియజేస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ మాజీ డైరెక్టర్ సొనబోయిన సతీష్ తెలిపారు.

# కొయ్యూర్యారు లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మల్హార్ జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య : 2026 నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గురువారం మండలంలోని కొయ్యూర్ లో స్థానిక ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొయ్యూర్యారు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.. ఈ వేడుకల్లో గ్రామ ఉపసర్పంచ్ లాకావత్ సవేందర్ తో పాటు గ్రామ పెద్దలు. మాజీ కోఆప్షన్ అయూబ్ ఖాన్,గుంటి రమేష్, లకావత్ తిరుపతి, బాపురెడ్డి, కుంభం మహేష్ రెడ్డి, కుంభం తిరుపతి రెడ్డి, సంతోషపు రాజిరెడ్డి, మీసాల సంపత్, మహమ్మద్ అతిక్, లాకావత్ రవి, యువకులు నీలారపు రాజబాబు, షారుఖ్ ఖాన్ కోలకాని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## డీజీపీ శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రో.గాదె దయాకర్

గీసుగొండ జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య)బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ని బి.శివధర్ రెడ్డి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ అపిలేట్ అథారిటీ సభ్యులు, ప్రొఫెసర్ గాదె దయాకర్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన డీజీపీకి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం

### ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### రైస్ మిల్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో



రేగొండ, జనవరి 01, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని భాగి ర్తిపేట గ్రామ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న నూతన సర్పంచ్ పెరుమండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ దంపతులను మాజీ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రస్తుత గౌరవ అధ్యక్షులు కోరే రమేష్, అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ నల్లబెల్లి అభినవ్ రావు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో వారు అందిస్తున్న సేవలను కొనియాడుతూ.. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా భవిష్యత్తులోనూ సేవలు కొనసాగించాలని ఆకాంక్షిం చారు. అదేవిధంగా ప్రస్తుత జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమండ్ల తిరుపతి గౌడ్ మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును అసోసియేషన్ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి దిశగా చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో అసోసియేషన్ సెక్రటరీ యాంసాని సంతోష్, క్యాషియర్ కాసిడి రవీందర్ రెడ్డి, రైస్ మిల్లర్లు ఎండి. రహిమొద్దీన్, దడిగెల దేవేందర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హిందువులపై దాడులను నీరసిస్తూ

# విశ్వహిందూ పరిషత్ ర్యాలీ




మహాదేవపూర్ జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణహోమనికి నిరసనగా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఆపాలని, హిందువుల, హిందూ దేవాలయాల జోలికి ఎవరైనా వస్తే హిందువులంతా ఐకమత్యంతో పోరాడాలని వారు పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బెంబేరి దేవరావు ఆధ్వర్యంలో దాడులను ఖండిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాం, వరంగల్ మహానగర అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, వి హెచ్ పి జిల్లా కార్యదర్శి మధుసూదన్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ శ్యామ్ లాల్, బిజెపి, ఏబీవీపీ, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలతో పాటు అయ్యప్ప దీక్ష పరులు హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీ ఓటర్ల జాబితా విడుదల

### మొత్తం 20 వార్డులు, 14,112 మంది ఓటర్లు

### 14వ వార్డులో అత్యధికం, 9వ వార్డులో అత్యల్పం

ములుగు, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మున్సిపాలిటీ పరిధి లోని తాజా ఓటర్ల జాబితాను మున్సిపాలిటీ కమిషనర్ జనగాం సంపత్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా మొత్తం ఓటర్ల సంఖ్య 14,112గా నమోదైంది. వార్డుల వారీగా చూస్తే 1వ వార్డులో 673, 2వ వార్డులో 761, 3వ వార్డులో 754, 4వ వార్డులో 749, 5వ వార్డులో 693, 6వ వార్డులో 651, 7వ వార్డులో 726, 8వ వార్డులో 730, 9వ వార్డులో 630, 10వ వార్డులో 750, 11వ వార్డులో 701,





12వ వార్డులో 769, 13వ వార్డులో 708, 14వ వార్డులో 789, 15వ వార్డులో 709, 16వ వార్డులో 659, 17వ వార్డులో 655, 18వ వార్డులో 648, 19వ వార్డులో 633, 20వ వార్డులో 724 మంది ఓటర్లు ఉన్నారు. ఈ గణాంకాల్లో 14వ వార్డులో అత్యధికంగా 789 మంది ఓటర్లు ఉండగా, 9వ వార్డులో అత్యల్పంగా 630 మంది ఓటర్లు ఉన్నట్లు స్పష్టమైంది. ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన ఓటర్ల జాబితాను పరిశీలించి, ఏవైనా పేరు చేర్పులు, తొలగింపులు లేదా సవరణలు అవసరమైతే ఈనెల 5 లోపు లోపు అభ్యంతరాలు తెలియజేయాలని అధికారులు సూచించారు. ఈనెల 10న తుది జాబితాను ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు డివిజన్ అధికారి రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్తో పాటు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన సర్పంచ్ రాణి అనిల్ గౌడ్

స్టేషన్ ఘనపూర్, జనవరి 01,మేజర్ న్యూస్(సూర్య):వాటర్ షెడ్ పథకంలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో సర్పంచ్ మందపురం రాణి అనిల్ గౌడ్ రైతులకు వ్యవసాయ పనిముట్లయిన పివిపి పైపులు,స్ప్రింకర్లను గురువారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.గ్రామాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు మందపురం అనిల్ గౌడ్,రైతులు మేదరబోయిన కరుణాకర్,చెన్నబోయిన ఈశ్వర్,మేదరబోయిన యాదగిరి, చట్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.







## అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

### మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు ఫాక్స్ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్య





మల్హార్ జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య :2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి మండల ప్రజలు ఘనంగా ఆహ్వానం పలికారు. కోటి ఆశలతో అర్ధరాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో మహిళలు తమ ఇళ్ల ముందర రంగు రంగుల ముగ్గులు వేశారు. యువత కేక్ కట్ చేసి నూతన సంవత్సర 2026 కు ఘనంగా స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, ఫాక్స్ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్య మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత జ్ఞాపకాలు నెమరు వేస్తూ కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ ఈ 2026 నూతన సంవత్సరంలో ప్రజలు తలపెట్టు అన్ని పనుల్లో విజయం సాధించి అందరి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడి పంటలు, సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.

## 108 లో ప్రసవించిన మహిళా



కన్నాయిగూడెం, జనవరి 01(మేజర్ న్యూస్ సూర్య ): 108 వాహనంలో మహిళా ప్రసవించిన ఘటన కన్నాయిగూడెం మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామానికి చెందిన వాసంపల్లి మహేశ్వరీకి పురిటి నొప్పులు రావడంతో భర్త వాసంపల్లి నవీన్ 108 అంబులెన్సుకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్సు పైలెట్ రవీందర్, ఈఎంటీ మహేశ్వరీ హుటా హుటిన గూర్రేవుల గ్రామానికి చేరుకున్నారు. మెరుగైన వైద్య సేవల కొరకు ఏటూరునాగారం తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ మహేశ్వరీ చాకచక్యంగా వ్యవహరించడంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

# ఎమ్మెల్యే,కలెక్టరుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





స్టేషన్ ఘనపూర్, జనవరి01,మేజర్ న్యూస్(సూర్య):హైదరాబాదులో మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని తానేదార్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు బెలిదే వెంకన్న, సర్పంచ్ మంతెన హరిత ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్ గాదె శాంత భాస్కర్,వార్డు సభ్యులు ఆకుల కృష్ణంరాజు,ఉబ్బని నవీన్, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,నాయకులు దుంపల పద్మారెడ్డి, బొడిగం రామచంద్రారెడ్డి,గాదె సుధాకర్, చుక్క రమేష్,ఎండి అక్బర్ ,ఐలోని ప్రసాద్, భాస్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### బాధ్యతగా వాహనాలు నడపాలి... ఆర్టిఏ మహమ్మద్ సందాని

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 01 మేజర్ న్యూస్: ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బాధ్యతగా వాహనాలు నడపాలని ప్రజల భద్రతను బాధ్యతగా భావించాలనిఆర్టిఏ మహమ్మద్ సందాని అన్నారు. గురువారం భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో రోడ్ సేఫ్టీ మహోత్సవాలలో భాగంగా 2026 ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్టిఏ సంధాని రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రయాణికుల భద్రతతో పాటు తమ స్వంత భద్రత కోసం డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో అవగాహన క్రమశిక్షణ ఎంతో కీలకమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇందు,



ఏ.ఎం.టి. అమృత , ఇతర అధికారులు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## అంగడి కేఫ్ ను సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొనాయమాకుల గ్రామం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన అంగడి కేఫ్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆల్ ద బెస్ట్ చెప్పారు.కస్టమర్ల మనసు గెలుచుకునేలా వ్యాపారం నిర్వహించాలని సూచిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెంది మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ వటుకుల ప్రశాంత్ రెడ్డి(శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య ఆలయంలో న్యూ ఇయర్ వేడుకలు



గీసుగొండ జనవరి 01 మేజర్ న్యూస్(సూర్య)మండల కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.గౌడ సంఘం డైరెక్టర్ కోల ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ కట్ చేసి గౌడ సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పొగాకు బిక్షపతి, ఉపాధ్యక్షులు బొమ్మగాని రవి గౌడ్,డైరెక్టర్ లు బండారి సతీష్ గౌడ్,దొనికల రాములు గౌడ్,పొగాకు కిష్టయ్య గౌడ్,వీరగోని కృష్ణమూర్తి,బండారి నరేందర్,అందే ప్రభాకర్,కోల శ్రీను, రామ్మూర్తి,గీతాకార్మికులు పాల్గొన్నారు.

# మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాల పంపిణీ

జఫర్ ఘడ్, జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండలంలోని రేగడి తండ గ్రామంలోని మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమ ప్రాంగణంలో సాయి అనుగ్రహ స్వచ్ఛంద సంస్థ వారి 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో నివసిస్తున్న పిల్లలకు నూతన వస్త్రాలను బహూకరించడం





జరిగింది. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య మాట్లాడుతూ సాయి అనుగ్రహ స్వచ్ఛంద సంస్థ వారు అనాధ పిల్లలను ఆదుకోవడం అభినందనీయమని,సమాజం పిల్లల పట్ల చూపాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యులు శ్రీమతి కవిత , శ్రీలత , పిఓ శ్రీమతి స్వప్న , రేగడి తండ గ్రామ సర్పంచ్ లాకావత్ నిర్మల దేవేందర్ , తిడుగు గ్రామ సర్పంచ్ గోపు సోమయ్య , కౌన్సిలర్ డా. కీర్తి సతీష్ లు పాల్గొని పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# కోటగుళ్లలో గాంధీనగర్ సర్పంచ్ దంపతుల పూజలు



గణపురం రూరల్, జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్దిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, సుజాత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. గణపతి నందీశ్వ రుడు గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సర్పంచ్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఏఎంసి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



కాటారం, జనవరి 01, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ పంతకాని తిరుమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కొత్త సంవత్సరంలో సంతోషం గా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో రైతులకు మేలు చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్ లు రామగుండం శ్రీనివాస్ శర్మ, మహేష్ తిరుపతిరావు, పిల మరి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఈర్షద్, తోట రామకృష్ణ, సడవలి, ఆత్మకూరి కుమార్ యాదవ్, మహేష్, కొండ గొర్ల రామనారాయణ, దేవదాస్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రావని కాంగ్రెస్ పార్టీ నాయకుల అసత్య ప్రచారాలు



కన్నాయిగూడెం, జనవరి 01 (మేజర్ న్యూస్ సూర్య): తెలం గాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల్లో ఒకట్టైన పథకం ఇంది రమ్మ ఇల్లుల పథకం. కన్నాయి గూడెం మండలంలోని 11గ్రామ పంచాయతీల్లో 2 గ్రామపంచాయ తీలు మిగహా 9స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో కొనసా గుతున్నప్పటికీ ఇటీవల కాలంలో జరిగిన స్థానిక ఎన్నికలలో మండలం లోని 2 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కాకుండా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులు గెలుపొందడంతో ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి బిల్లులు రావని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను భయాందోళనకు గురి చేస్తున్నట్టు మండల వ్యాప్తంగా బహిర్గతంగా స్థానికులు మాట్లాడుకుంటున్నట్లు వినికిడి.కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలిఆదివాసీ విద్యార్థి సంఘం ప్రచార కార్యదర్శి గావిడి నాగబాబు ఏటూరు, ముప్పనపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడిపోవడం జీర్ణించుకోలేని కొందరు అసత్య ప్రచారా లకి తెరలే పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందరికి ఒకేలా ఉంటాయని అధికార పార్టీ నాయకుకి ఒకలా,ప్రతిపక్ష పార్టీ నాయకు లకి ఒకలా ఉండవని అన్నారు. మండల వ్యాప్తంగా నిర్మాణదశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులో అందరికి సమానంగా వస్తాయని, అధికార పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకొని యెడల రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి మండల ప్రజలు చెప్తారని అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నూతన సంవత్సరం వేడుకలు





వెంకటాపురం, నూగూరు జనవరి 1, సూర్య మేజర్ న్యూస్ : నూతన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నూతనసంవత్సరం వేడుకలు మత్తు, అతి వేగం, రోడ్లపై హంగామా లేకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా శాంతియుతంగా ముగిసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ములుగు జిల్లా పాలనా అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాల వల్ల ప్రజలు క్రమశిక్షణతో వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ, జిల్లా, మండల పోలీస్ అధికారులను అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలుపుతూ, వెంకటాపురం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# మృతుడి కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు తూర్పాటి రాములు తండ్రి తూర్పాటి కట్టయ్య గురువారం ఉదయం మరణించగా విషయం తెలుసుకున్న టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు మృతుడి కుటుంబాన్ని సందర్శించి, మృతుడు కట్టయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి మృతికి గల కారణాలను ఆయన కుమారుడు రాములును అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించి, పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, వార్డు సభ్యులు మేకల సుదర్శన్, రామ్ రామ్ చందర్, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మచ్చ శ్రీకాంత్, ముదిరాజ్ సంఘం కుల పెద్దమనిషి తుమ్మల నాగరాజు, కారోబార్ మేకల అశోక్, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యువత మద్యానికి బానిస కావద్దు

**మచ్చాపూర్ సర్పంచ్ - బోడకుంట్ల మానస ప్రకాష్**

**సొంత ఖర్చులతో ప్రతి క్రిస్మస్ కు దళిత మహిళలకు చీరల పంపిణీ**

**ఎస్సీ కాలనీ యువతకు భీమా కార్డు**

**చర్చ్ లో జరిగిన న్యూ ఇయర్ వేడుకలో హామీ ఇచ్చిన సర్పంచ్**



గీసుగొండ జనవరి 01 మేజర్ న్యూస్(సూర్య): యువత మద్యానికి బానిస కాకుండా ఒక లక్ష్యం కోసం పనిచేయాలని,చదువు పై దృష్టి పెట్టాలని మచ్చాపూర్ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ పిలుపునిచ్చారు.గురువారం మచ్చాపూర్ గ్రామంలోని చర్చ్ లో నూతన సంవత్సర వేడుకలో సర్పంచ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎస్సి కాలనీ లో చాలామంది యువకులు మద్యానికి బానిసై చనిపోవడం బాధాకరంగా ఉందని,చాలామంది చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.యువకులు ఒక లక్ష్యం కోసం పని చేయాలని,చదువు పై ఏకాగ్రత పెట్టని సూచించారు.అలాగే ఎస్సీ కాలనీకి చెందిన18 నుండి 55 సంవత్సరాలు వయసు ఉన్న వారందరికీ సొంత ఖర్చులతో లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్ చేపిస్తామని,దళిత కుటుంబంలోని మహిళలందరికి ప్రతి ఏడాదిలో వచ్చే క్రిస్మస్ పండుగకు వారి తోబుట్టువుగా చీరలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు విజయ జ్యోతి,మాజీ ఎంపీటీసీ నమిండ్ల రజిత సంపత్, నమిండ్ల నర్సయ్య,యూత్ నాయకులు రాజ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## - కౌసల్యాదేవిపల్లి గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి



నర్సింహులపేట జనవరి ఒకటి సూర్యా మేజర్ న్యూస్. ఘనంగా నూతన సంవత్సర వేడుకలు కౌసల్య దేవుపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి. 2026 ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రారంభమవుతున్న 2026 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి,సమ ృద్ధి, విజయాలను నింపాలని ఆకాంక్షిస్తున్నానని. ఈ సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరిసి, ప్రతి ప్రయత్నానికి తగిన ఫలితాలు దక్కాలని కోరుకుంటున్నానని గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి ఒక పని పాలక వర్గం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శివాని విద్య సంస్థల అధినేత గౌటిముక్కుల సురేందర్ రెడ్డి గారు గ్రామ పంచాయితీకి శవ పేటిక బహుకరించారని పుట్టిన ఊరికి మంచి చేయాలిఅన్న వారి సంకల్పానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భానోత్ రవి, వార్డు సభ్యులు కొత్త వెంకటయ్య, ఏర్పుల కళ్యాణి హరీష్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, ఉప్పుటూరు కేతమ్మ సుబ్బారావు, ఏర్పుల కిరణ్, బానోతు స్రవంతి సురేష్, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల విషువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల పెద్ద శ్రీనివాస్ రెడ్డి,గొట్టిముక్కల నరసింహారెడ్డి, రాయపాటి చంద్రారెడ్డి, గొట్టిముక్కల రంగారెడ్డి, మండల బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు బానోతు సురేష్ నాయక్, అందే మధు, గండి కమలాకర్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు ఏర్పుల రాజు, భానోత్ శంకర్, రాయపాటి సంజీవరెడ్డి,ఏర్పుల చిన్న వెంకన్న, గండి పురుషోత్తం, గండి మల్లేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచులను సన్మానించిన బాల్యమిత్రులు



నల్లబెల్లి, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య, ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లుగా గెలుపొందిన సర్పంచ్ దంపతులను గురువారం బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ తో పాటు లెంకాలపల్లి గ్రామానికి చెందిన కస్తూరి విజయలక్ష్మి రవీందర్ లను చిన్ననాటి మిత్రులు 1992 - 93 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన బాల్య మిత్రులు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రకాష్, రవీందర్, బాల్య మిత్రులతో పాటు పలువురు పాల్గొన్నారు..

## గట్లనర్సింగాపూర్‌లో నూతన సంవత్సర వేడుకలు



భీమదేవరపల్లి, జనవరి 01(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడిగే శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి గుడికందుల మధు, వార్డు సభ్యులు దర్శనపెల్లి మంగ, పెద్దబోయిన రమాదేవి, మేరుగు శోభ, సంగ ఐలయ్య, కాసనగొట్టు సాయిరాం, చిలుక ప్రమోద్, మాడ్గుల అమర్, అంగిడి రాజమ్మ, మంద పద్మ, బొల్లంపల్లి రాజయ్య, మొలుగు కవిత తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): తాళ్ల పూసపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య, సురాంభ ల కుమార్తె రాజేశ్వరి,నరేష్ దంపతుల కుమార్తె ఆద్య,నయన గౌడ్ ల ఫల పుష్పాలంకరణ వేడుక గురువారం జరుగగా గోపా డివిజన్ అధ్యక్షులు,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారి ఆద్య,నయనలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారితో పాటు కుటుంబ సభ్యులకు సమ్మయ్య గౌడ్ పట్టు వస్త్రాలను బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో రాచర్ల రాములు,పెట్టేరు వెంకన్న,బోయిని ఉప్పలయ్య, అల్లాడి వెంకన్న, బత్తుల రమేష్,బండి అశోక్, జంపాల భాస్కర్,వల్లాల శ్రవణ్, బండారు ప్రభాకర్, వెంకన్న, పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని కేసముద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డీసీసీ అధ్యక్షురాలి ఆశీస్సులు తీసుకున్న కళాకారిణి శైలజ రమేష్





బచ్చన్నపేట జనవరి 01మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజా కళాకారిణి కళ్లెం శైలజ రమేష్ గురువారం తన పుట్టినరోజు సందర్భంగా జనగామ (డీసీసీ) అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కార్యాలయంలో అధ్యక్షురాలికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధన్వంతి లక్ష్మీనారాయణ శైలజ రమేష్ తో కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. "శైలజ మరెన్నో పుట్టినరోజులు జరుపు కుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కళాకారులు తమ ఆటపాటలతో కీలక పాత్ర పోషించారని, ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా గౌరవి స్తుందని భరోసా ఇచ్చారు. మహిళలకు ప్రాధాన్యంద రాజకీయాల్లో మహిళలు చురుగ్గా పాల్గొనాలని, కాంగ్రెస్ పార్టీలో మహిళా శక్తికి తగిన ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు బెజగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ

### - ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి
### - ప్రజా సమస్యలే లక్ష్యం-సేవే మార్గం
### - నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



పెద్దవంగర, జనవరి 1, (సూర్య న్యూస్):పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామంలో 6వ వార్డులో నిరుపేద కుటుంబమైన గొట్టిముక్కుల( హొటల్) యాదగిరి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామ్మూర్తి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, మనం ఎంత సంపాదించామన్నదే ముఖ్యం కాదు, కానీ ఎంతమందికి సహాయం చేశామన్నదే ముఖ్యమని తెలియజేశారు. పేదవారికి సాయం చేసినప్పుడు వచ్చే సంతోషం మరేప్పుడు ఉండదని అన్నారు. పేద ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయం చేయడంలోనూ ఎప్పుడు ప్రతి ఒక్కరూ ముందుండాలని, అప్పుడే మానవ జన్మకు అర్థం పరమార్థం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెకొత్తపల్లి తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి కిరణ్ చారి, యూత్ సభ్యులు ఉమ్మనబోయిన సంపత్ కుమార్, వెల్మ బీరన్న, గ్రామ నాయకులు శివరాత్రి మహేందర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన బగారా బువ్వ

## - కోడికూర హెూటల్..



కేసముద్రం, జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఫ్లైఓవర్ రోడ్ లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బానోత్ కోదండపాణి నూతనంగా ఏర్పాటు చేసిన బగారా బువ్వ..కోడికూర హెూటల్ ను ముఖ్య అతిథిలుగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు తోపాటు ఇతర నాయకులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నిర్వాహకులు కోదండపాణి తోపాటు ఆయన తండ్రి బానోత్ బిక్షపతికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ రావుల మురళి, మాజీ ఎంపీపీ వోలం చంద్రమోహన్,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,తేరాల వీరభద్రం,టీడీపీ మండల అధ్యక్షులు ఏశబోయిన ఎల్లయ్య,మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్, తరాల వీరేష్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు,మహమ్మద్ అయూబ్ ఖాన్, మహమ్మద్ తాజోద్దీన్, నాగసబోయిన వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, భానోత్ బాలు నాయక్, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు,తోట అఖిల్ కుమార్, పాల ముకేష్,భూక్య అరుణ్, బానోత్ వెంకన్న, ఎండి సమీర్, కాట్రేవుల హరికృష్ణ, బానోత్ అభిషేక్, రాజశేఖర్, షేక్ సర్వర్ అలీ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోదూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య) ఆరోగ్య ప్రదాత, విద్యాదాతగా గుర్తింపు పొందిన జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కొన్నె సర్పంచ్ కోదూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పల్లారాజే శ్వర్‌రెడ్డి నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్తంగా చర్చించారు. కోదూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, జనగామ నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. బచ్చన్నపేట మండల ప్రజల ఆరోగ్యం కోసం 108 అంబులెన్స్ ను తీసుకొచ్చిన ఆరోగ్య ప్రదాతగా కొనిఆడారు.

# బిఆర్ఎస్ నుండి మాజీ ఎంపీటీసీ సస్పెన్షన్

## - పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి

## - మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు





దంతాలపల్లి,జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి నందుకు సస్పెన్షన్ చేసినట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారావు వేణు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్నను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమైనందుకు బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేశామని,పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మద్దిరాల వీరస్వామి,కుమ్మరికుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు తండ రాములు, పార్టీ నాయకులు మంగి రామ్మూర్తి, గంధసిరి వెంకన్న,మద్దిరాల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


# యువతలో క్రీడా స్ఫూర్తికి మెగా క్రికెట్ టోర్నమెంట్

## - కరపత్రం ఆవిష్కరించిన సర్పంచ్ లక్ష్మారెడ్డి



భీమదేవరపల్లి, జనవరి 01 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఈనెల 4వ తేదీన మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డి టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, నేటి యువత ఆత్మస్థైర్యం కోల్పోయి మానసిక ఒత్తిడికి గురవుతోందని, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్, మద్యానికి బానిసై కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగులుస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచి, వారిలో మనోధైర్యం, క్రీడా స్ఫూర్తి పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతలో సానుకూల మార్పు తీసుకొచ్చే ఈ ప్రయత్నంలో గ్రామ ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, వార్డు సభ్యుడు తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ వార్డు సభ్యుడు తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి అశోక్, నిర్వహణ కమిటీ సభ్యులు తూముల అరవింద్, తాళ్లపల్లి ప్రసాద్, తాళ్లపల్లి అరవింద్, తాళ్లపల్లి విక్రమ్, తాళ్లపల్లి ఉదయ్‌కిరణ్, తాళ్లపల్లి సంపత్, తాళ్లపల్లి బిన్ను తదితరులు పాల్గొన్నారు.

# బగార బువ్వ కోడికూర బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు బానోత్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బగార బువ్వ కోడికూర మీల్స్ అండ్ క్రరీస్ షాప్ ప్రారంభోత్సవం గురువారం జరగగా ఈ ప్రారంభోత్సవ వేడుకలో గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యమైన భోజనంతో పాటు క్వాలిటీ మెయింటెన్ చేయాలని యజమానికి సూచించారు. కేసముద్రం మండల ప్రజలందరూ బగార బువ్వ కోడికూర హెూటల్ కు వచ్చి రుచి చూసి పోవాలని చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు.

# నూతన సంవత్సర సందర్బంగా జిల్లా కలెక్టర్ ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గెజిట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ రఫీ







గూడూరు జనవరి 1 మేజర్ న్యూస్( సూర్య ): గురువారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా గూడూరు ఎస్‌టిఓ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ రఫీ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో పాటు ఇతర అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన2026 సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా మహ్మద్ రఫీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని ప్రజలందరికి ఆరోగ్యం శాంతి కలగాలని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా గెజిట్ ఆఫీసర్స్ డాక్టర్ నరేష్, సోమ్లా నాయక్,మున్వర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం



నల్లబెల్లి ,జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య, మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదండ్ల చిన్న కొమురయ్య ఇటీవల పాముకాటుతో మృతి చెందడంతో గురువారం మృతుని కుటుంబానికి 1992-93 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన చిన్ననాటి మిత్రులు 26011ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపే ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్ తోపాటు బాల్యమిత్రులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల గ్రామ పాలక వర్గానికి పద్మశాలి సంఘం చిరు సత్కారం





లింగాలఘణపూర్ జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండల కేంద్రం నెల్లుట్ల గ్రామ పంచాయతీ పాలక వర్గానికి నూతన సంవత్సర సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ కి మరియు ఉప సర్పంచ్ దామర కావ్య ప్రభాకర్ కి పాలక మండల సభ్యులందరికీ పద్మశాలి కమ్యూనిటీ తరపున చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖా అధ్యక్షుడు అశోక్ కుమార్ గౌడ్, పిఎసిసి డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభ రాణి, గొరిగే సందీప్, కత్తి శ్రీవాణి,బొజ్జం సునీత, నల్ల అజయ్,నల్ల విల్సన్, బండారి మమత, వంగ సతీష్, బత్తిని వేణు గౌడ్, కొమ్మురాజుల రేణుక, తండ యాకుబ్,సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి లు గుర్రం యాదగిరి, గాడపేల్లి శ్రీనివాస్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్,మాజీ ఉపసర్పంచ్ నర్సింగ ఎల్ల స్వామి, జగ్గం ఆనంద్,కొమ్మరాజు నరసింహ, పద్మశాలి అధ్యక్షుడు గాడిపల్లి రామలింగం,యెనగందుల శ్రీనివాస్,యెనగందుల బాలస్వామి, గాడిపెల్లి అశోక్, నాయకులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రమణ శర్మకి ఘన సన్మానం

## - బ్రాహ్మణ రాష్ట్ర అఫీషియల్ ప్రొఫెషనల్ క్యాలెండర్ ఆవిష్కరణ





దంతాలపల్లి,జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలంపల్లి రమణ శర్మను బ్రాహ్మణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసినట్లు,ఆంగ్లమాన నూతన సంవత్సర సందర్భంగా గురువారం క్యాలెండర్,డైరీని ఆవిష్కరణ చేసినట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పోలంపల్లి రమణ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం పెద్దలు తనను గుర్తించి సన్మానం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు, బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, కార్యక్రమంలో బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ జనరల్ రాష్ట్ర సెక్రెటరీ వింజమూరు సుధాకర్,తొర్రూర్ మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు,విన్నప కృష్ణమోహన్ శర్మ,ఓలేటి వెంకటాచార్యులు,జిల్లా నరసింహమూర్తి,గోవర్ధనం రాము,కాందూరి వేణుగోపాలచార్యులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు

# డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## - నల్లకుంట తండ గ్రామ సర్పంచ్ భానోత్ మహేందర్ నాయక్



దేవరుప్పుల జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ లను శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దేవరుప్పుల మండలం నల్లకుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భానోతు మహేందర్ నాయక్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట తండా గ్రామ ఉపసర్పంచ్ భానోత్ భాస్కర్ భానోత్ సీనియర్ నాయకులు వెంకన్న నరేష్ రెడ్యా నాయక్ దేవరుప్పుల మండల సీనియర్ నాయకులు తోటకూరి పాండుక ృష? తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

## - చిన్నమడూర్ సర్పంచ్ మైదం జోగేశ్వర్



దేవరుప్పుల జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో గురువారం కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి గ్రామ పాలకవర్గం, రైతులు, గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేసిన చిన్నమడూరు సర్పంచ్ మైదం జోగేశ్వర్. కట్ట మైసమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అరిష్టాలు తొలగిపోవాలని పంటలు సమృద్ధిగా పండాలని గ్రామానికి శుభం కలగాలని కట్ట మైసమ్మ దేవతను వేడుకున్నట్లు గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూసి గుంపుల వెంకటేశ్వర్లు వార్డు సభ్యులు బీఆర్ఎస్ నాయకులు మేడ సోమనర్సయ్య రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## - తహసీల్దార్ వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు



కేసముద్రం, జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అల్లి అశోక్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ధరావత్ భీమా నాయక్, గౌరవాధ్యక్షులుగా గుగులోత్ వీరన్న నాయక్, కోశాధికారిగా జలగం వెంకటేష్ రావు, భూక్య అత్తిరాం నాయక్, సహాయ కార్యదర్శిగా చీరబోయిన యాకన్న యాదవ్, కార్యవర్గ సభ్యులుగా సిలువేరు శివాజీ, మేకల నాగరాజు, మేక శ్రీనివాస్, కసిరబోయిన దశరథం, ఎలగలబోయిన రాజు, మంద శ్రీకాంత్, మహమ్మద్ గోరేమియా, మహబూబ్, రాపోలు రవి, గుడికందుల బిక్షపతి, భూక్య రాంబాబు, నాగన బోయిన ప్రసాద్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్ ను కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సంపేట ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



నల్లబెల్లి, జనవరి 1, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లో సడక్ సురక్ష -జీవన్ రక్షలి అనే నినాదంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి నర్సంపేట సిఐ రఘుపతి రెడ్డి ముఖ్య అతిధి గా హాజరైనారు. ఈ సందర్భంగా సిఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించుకుంటూ డ్రైవింగ్ చేయాలని కోరారు. డ్రైవర్ వేముల రవి కి ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సన్మానం చేసారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, సూపర్వైజర్లు,గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరా రెడ్డి , డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొడకండ్ల ఎస్టీ హాస్టల్‌లో అరాచకం

## పదో తరగతి విద్యార్థిపై మద్యం మత్తులో దాడి
## పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రభాకర్
## పట్టించుకోని హాస్టల్ వార్డెన్
## అందుబాటులోలేని నైట్ వాచ్మెన్
## భయం గుప్పిటలో హాస్టల్ విద్యార్థులు

**కొడకండ్ల,జనవరి 01మేజర్ న్యూస్ (సూర్య)**





కొడకండ్ల,మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్టీ బాలుర వసతి గృహంలో అర్ధరాత్రి వేళ చోటుచేసుకున్న హింసాత్మక ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. క్రమశిక్షణ పాటించమని చెప్పినందుకు ఒక పదో తరగతి విద్యార్థిని బయటి వ్యక్తులతో కలిసి చితకబాదిన ఘటనపై బాధిత విద్యార్థి ధరావత్ ప్రభాకర్ పోలీసులను ఆశ్రయించాడుఅసలేం జరిగిందంటేడిసెంబర్ 31 అర్ధరాత్రి హాస్టల్ వార్డెన్ మల్లు అందుబాటులో లేకపోవడంతో, పదో తరగతి విద్యార్థులే హాస్టల్ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. రాత్రి 2 గంటల సమయంలో 8, 9 తరగతులకు చెందిన కొందరు విద్యార్థులు నిబంధనలకు విరుద్ధంగా బయట తిరుగుతుండటాన్ని స్థానిక మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ధరావత్ ప్రభాకర్ గమనించి మందలించాడు. రాత్రి పూట బయట తిరగడం సురక్షితం కాదని, లోపలికి వెళ్లాలని సూచించాడు.ప్రభాకర్ మాటలకు ఆగ్రహం చెందిన ఒక 9వ తరగతి విద్యార్థి, వెంటనే తనకు తెలిసిన ఒక్క గ్రామానికి చెందిన అనే వ్యక్తికి ఫోన్ చేసి పిలిపించాడు. మద్యం మత్తులో ఉన్న హాస్టల్ ప్రహరీ గోడ దూకి లోపలికి వచ్చి ప్రభాకర్‌పై విచక్షణారహితంగా దాడికి దిగాడు. తోటి విద్యార్థులు అడ్డుపడి బతిమాలుతున్నా వినకుండా ప్రభాకర్‌ను చితకబాది, “ఇప్పుడు సారీ చెబుతావా? లేదంటే బయట దొరికినప్పుడు చంపేస్తా“ అంటూ ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపులకు పాల్పడ్డాడు.పోలీసులను ఆశ్రయించిన ప్రభాకర్ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన ప్రభాకర్, తనపై జరిగిన దాడిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.నిందితుడు మరియు అతనికి సహకరించిన విద్యార్థిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. హాస్టల్ గోడ దూకి లోపలికి వచ్చి కొట్టడమే కాకుండా, చంపేస్తామని బెదిరించడంపై పోలీసులు విచారణ చేపట్టారు.వార్డెన్ నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహంహాస్టల్‌లో విద్యార్థిపై దాడి జరుగుతున్నా, వీడియోలు వైరల్ అవుతున్నా వార్డెన్ మల్లు ఇప్పటికీ స్పందించకపోవడంపై తల్లిదండ్రులు నిప్పులు చెరుగుతున్నారు. వార్డెన్ గైర్హాజరు వల్లే బయటి వ్యక్తులు హాస్టల్‌ను అడ్డాగా మార్చుకున్నారని, తక్షణమే వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం గుర్తించి తీర్మానం

**దేవరుప్పుల జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య)**



:దేవరప్పుల మండలంలోని మన్ పహాడ్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ పారిపల్లి బాలమ్మ అధ్యక్షతన మంగళవారం గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామానికి సంబంధించిన అంశములను చర్చించి ఆమోదించి తీర్మానించనైనదని గ్రామ సర్పంచ్ తెలిపారు. అందుకు సంబంధించిన అంశములలో గ్రామంలోని 29 మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయని ప్రతినెల గ్రామైక్య సంఘం సమావేశాలు నిర్వహించడానికి మహిళ స్వయం సహాయక సంఘాల విజ్ఞప్తి మేరకు గ్రామ పాలకవర్గం గ్రామసభలో చర్చించి గ్రామపంచాయతీ పరిధిలోని 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఇవ్వడానికి మహిళ సంఘాల అంగీకారం మేరకు గ్రామసభలో ఆమోదించి తీర్మానించనైనదని అందుకు ఈ అంశమును సంబంధిత అధికారులను కోరినైనదని గ్రామ సర్పంచ్ పారిపల్లి బాలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జే. యాకయ్య వార్డు సభ్యులు పారిపల్లి శ్రీనివాస్ వివో ప్రెసిడెంట్ కొమరమ్మ సీఏ మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు,సోలార్ లైట్లసెట్ ప్రారంభించిన గ్రామ నాయకులు

**నెల్లికుదురు జనవరి 1మేజర్ న్యూస్(సూర్య)**



మండలంలోని నైనాలగ్రామ అభివృద్ధి పనులలో భాగంగాఎంపీ పోరిక బలరాంనాయక్ సహకారంతో నిధులతోగురువారంగ్రామంలో సిసి రోడ్డు పనులు, సోలార్ లైట్ సెట్లను గ్రామ నాయకులుసర్పంచ్,ఉప సర్పంచ్ లు కొబ్బరికాయ కొట్టిప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులుమంజూరుచేయడంలోసహకరించిన ఎంపీబలరాం నాయక్ కిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ సంధ్య రమేష్,ఉప సర్పంచ్ ఉపేందర్, నాయిని శ్రీపాల్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుయాసం యాకయ్య,పెరుమాండ్లజగన్ బాబు,మాజీ సర్పంచ్ జాగిరి యాకసాయిలు,యాకయ్య,వార్డుసభ్యులువిజయ్, జ్యోతి, మల్లేష్, యాకయ్య,కొమురయ్య,రవి,సురేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాట

**తరిగొప్పుల జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య**

తరిగొప్పుల సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జాతర కమిటీ చైర్మన్ ఎదునూరి చంద్రయ్య వైస్ చైర్మన్ బానోత్ సోమ్లా నాయక్ అన్నారు గురువారం రోజున ఆలయ ప్రాంగణంలో వారు మాట్లాడుతూ ఈ నెలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వేలంపాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ వేలంపాటలో బంగారం, కొబ్బరికాయలు, కోళ్ళు, మద్యం టెండర్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి వెంట మోహన్ రావు అన్నారు.

## దశదినకర్మలకు హాజరై తమ వంతు ఆర్థిక సహాయం అందించిన దుర్గారం గ్రామస్థులు



కొత్తగూడ జనవరి 01 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం, దుర్గారం గ్రామానికి చెందినగుండ్రపల్లి వెంకన్న మంగళవారం రోజున గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈ సందర్భంగా ఈ రోజు వారి దశదినకర్మలకు హాజరై, వెంకన్న గారి చిత్రపటానికి నివాళు లర్పించారు.అలాగే వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా బియ్యము మరియు సుమారు 500 మందికి సరిపడే భోజన సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో దుర్గారం ఉప సర్పంచ్ శాగంటి స్వరూప అశోక్, బానోతు నెహ్రూ, జల్లి మురళి, బోడ దేవ్ సింగ్, నరెడ్ల విజయ్, చింతకాయల లక్ష్మణ్, జంగా రంజిత్, కునుసోత్ వెంకన్న, లూనావత్ జగన్, పొన్నం అశోక్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాబిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలుకవిత జన్మదిన వేడుకలు

**నెల్లికుదురుజనవరి1 మేజర్ న్యూస్(సూర్య)**



మాజీ ఎంపీ,బారాస జిల్లా అధ్యక్షురాలుఎంపీ మాలోతు కవిత జన్మదిన వేడుకలనుఘనంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపెల్లి వెంకటేష్ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి,కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుపులి రామచంద్రు,మండలప్రధాన కార్యదర్శి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెన్నాకుల శ్రీనివాస్,యసంరమేష్,పట్టణ అధ్యక్షుడు గొట్టిముక్కులఅదిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, కవితమ్మ యువసేన నాయకులు కావటి కొమురెల్లి,బొడ్డు విజయ్,కవితమ్మ యువ సేన నాయకులు పొన్నం రాము, మల్లం యాకయ్య,సాలుగు శ్రీనివాసు, పులి సబ్బాయ. నరేండ్ల ప్రవీణ్, గొట్టిముక్కుల ప్రణితు,శ్రవణ్,చాగంటిసాయి వర్ధన్,మంచాల రామల్లు,గజ్జల వీరన్న,మడి పెద్ది మహేష్,పోతుగంటి శీను,గుండబోయినయాకన్న తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**లింగాలఘణపూర్ జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య)**

మాణిక్యపురం గ్రామానికి చెందిన చాపల సతీష్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణం చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చౌదర్పల్లి విజయ్ భాస్కర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.